

www.gurujnanam.org

# శ్రీమద్భాగవతం ఆణిముత్యాలు

Contributor for Bhagavatam CD 3-2 to 4-1 Animutyalu : RAJESWARI.M

- జిజ్ఞాస అంటే తెలుసుకోవాలి అన్నతపన, జ్ఞానం అంటే తెలుసుకోవడం, జిజ్ఞాస సాధన, జ్ఞానం సిద్ధి.
- ప్రశ్న అంటే ఒక విషయాన్ని కూలంకుశంగా బుద్ధిఉపయోగించి చేర్చించేది. జిజ్ఞాసులు వేసే ప్రశ్నని పరిప్రశ్న అంటారు.
- శాస్త్రాన్ని కథా రూపంలో అందిస్తే కావ్యం.
- గురువు అంటే పరంపరాగతమైన ఒకానొక జ్ఞానాన్ని అందించే వాహిక. స్వచ్ఛమైన పాత్ర గురువు. శుద్ధమైన పాత్రలోనే ఆ జ్ఞానం పండుతుంది.
- కృష్ణపరమాత్మ  మురళి ఊది శాంతనం కలిగిస్తాడు, చెర్నాకోలుతో కొట్టి ధర్మం నిలబెడతాడు.

హిందూ ధర్మం అంటే అద్వైత వేదాంతం అని ప్రతిపాదించారు వివేకానందులు. వేదాంత జ్ఞానాన్ని చెప్పేరు ప్రపంచానికి.

పరాక్ దృష్టి అంటే బహిర్ముఖత్వం, ప్రత్యక్ దృష్టి అంటే అంతర్ముఖత్వం.

త్రిగుణాత్మిక రచనయే మాయ.

ఇంద్రియ వికారాలు, చైతన్యం తెలుసుకోవడానికి పరమాత్మే కారణం. చైతన్యం అంటే కాంతి, జ్ఞానం. ఆ చైతన్యమే ప్రజ్ఞ, అదే " ప్రజ్ఞానంబ్రహ్మ".

మోక్షానికి, బంధానికి మనస్సే కారణం. " మౌన వాక్య పరబ్రహ్మ తత్త్వం " అంటే మనస్సులో వికారపు అలజడులు తగ్గి అసలు స్థితి, (స్వస్వరూపాని) ఏర్పడితే, అదే మౌనం.

క్షేత్రం, క్షేత్రజ్ఞుల విభజన వివేకం ద్వారా తెలుసుకోవాలి.

ఆత్మ నిర్వికారి, ఆత్మ కలియదు ఎవరితోని.

శుభాశుభాలకు మించింది శివం, అది శాశ్వితం, అచ్యుతం.

ఋషిది ఉడుంపట్టు, ఏ విధంగానైన బ్రహ్మ విద్య తెలియచెయ్యడమే ఋషి హృదయం.

మనస్సు సత్యం వైపు మరలాలంటే, మనస్సుకి మంచి నేర్పు, గురుచరణాలు, విష్ణుఆశ్రయం ఆశ్రయించు.

నిరంతరం హరి కథలు విను, ఏది శృతిలో ఉంటుందో, అదే స్మృతిలోకి వస్తుంది. ఏది నీకు స్మృతిలో ఉంటుందో, అదే  నువ్వు అవుతావు. స్మృతిలో విష్ణువు ఉండాలంటే శృతిలో పట్టుకో .

ఆత్మరూపమైన పరమాత్మ గురించే చెప్తాయి అన్ని సహస్రనామాలు.

◆ అత్యంత ఉత్కృష్టమైనది భారతవర్షం. విశ్వవిజ్ఞానముకల మహర్షి, విశ్వమంతా చూపు పరచిన మహర్షి చెప్పినది.

" భారతవర్షం గొప్పది". ఇది సత్యం, సంకుచితదృష్టితో చెప్పినది కాదు.

◆ భారతదేశ క్షేత్రాలు సర్వవ్యాపకమైన భగవద్ శక్తిని నీకు తిరిగి ఇవ్వగలవు.

◆ కాసింత సాధనకే ముక్తి ఇవ్వగలది భారతవర్షం.

◆ నరనారాయణులు స్మరణీయులు, సర్వవిద్యలకు రక్షణస్థానం, జ్ఞానానికి నిధి, అందుకనే వ్యాసులవారు, శంకరాచార్యులు వేదవిభజన, భారతము రచన ఆ సిద్ధభూములలో, బదరికాశ్రమం లో చేసారు .

◆ శాస్త్రం చెప్పినది ఏది చేసిన వ్యర్థం కాదు. చిత్తాన్ని శుద్ధి చేసుకోడానికే ఈ మానవ జన్మ, సవరించుకోడానికి వచ్చిన జన్మ. సాధన చేసుకోవాలి,పవిత్రతకు ప్రయత్నం చెయ్యాలి.

◆ పాత్ర శుద్ధి లేకపోతే ద్రవ్యశుద్ధి లోపిస్తుంది.

## ◆ భాగవతం - మోక్ష శాస్త్రం ◆

◆శమ, ధమాది సాధనలు చేస్తూ, క్రమంగా చిత్తాన్ని శుద్ధి చేసుకొని, బ్రహ్మతత్త్వమును మననం చేస్తూముక్తి పొందడం నివృత్తి మార్గం. ఫలాకాంక్షతో చేసేది ప్రవృత్తి మార్గం.

◆ఈ జన్మని నియమబద్ధమైన జీవన విధానంగా ఏర్పరచుకోవాలి. కాళ్ళు, కీళ్లు బావున్నప్పుడే పవిత్రతకు ప్రయత్నం చెయ్యాలి. ఈశ్వరుని శరణు వేడాలి.

◆తపస్సు, బ్రహ్మచర్యం ( కామనిగ్రహణం),

శమము ( అంతరేంద్రియ అంటే మనో నిగ్రహం),

దమము ( బాహిరేన్ద్రియ నిగ్రహం),

త్యాగం( స్వార్ధ రాహిత్యం), సత్యం, శౌచం, ధర్మం, ధీరత్వం, శ్రద్ధ, యమ,

నియమాలు , ఈ 11 గుణాలు ఆచరిస్తే పాపబాధ ఉండదు, పుణ్యం

ప్రాప్తించే అవకాశం వుంది. ఇది ఋషివాక్యం, శుకబ్రహ్మ చెప్పింది.

◆అనన్యభక్తి కలవానికి పరమాత్మ తప్ప అన్యం ఉండదు. అటువంటివాడు

సత్పురుషుడు. పాపాలు తొలిగిపోతాయి.

◆నియమాలు లేక అనన్య భక్తి లేకుండా వున్నవారు చేయవలసిన పని

భగవాన్ నామమే. ఇది ఋషి తీర్మానం.

◆నామం క్రమంగా అర్ధం, ప్రీతి, తత్త్వం లోనికి తీసుకొనివెళ్ళుతుంది.

◆నామానికి వున్న శక్తి అనంతం. నామం అంటే భగవంతుని శబ్ధావతారం,

పాపాలు తొలిగిపోతాయి. పాపవాసనలు కూడా తొలిగిస్తాయి. అహం

తొలిగించాలంటే " అరుణాచల శివ" నామం పలకాలి.

◆సత్యం అర్ధం కాకపోయినా పరవాలేదు, భ్రమ అర్ధం కావాలి. భ్రమకి, బ్రహ్మకి

తేడా తెలియాలి.

◆సుద్ధి నీ కర్తవ్యం, సిద్ధి పరమేశ్వరుని కర్తవ్యం.

◆స్మరణ ఎంతవరకు అంటే స తీసివేయాలి , అంటే మరణం వరకు.

◆మృతి ( పుట్టుక, చావు లేని ముక్తి ) నుండి దాటించేది ఈశ్వర స్మృతి.

◆నామోచ్చారణ వలన భావం లేకపోయినా కనీసం వాక్కు పవిత్రం అవుతుంది.

❖అంతఃకరణ సుద్ధికి భగవన్నామం ఒక్కటే.

❖సర్వనామాలు పరమాత్మ నామాలే, ఎలాగోలాగ హరినామం పలుకు, "చాలదా హరినామ సౌఖ్యామృతము"అన్నారు అన్నమయ్య.

❖శివుడు మంగళస్వరూపుడు. శివ అంటే పాపాలు పోతాయి.

❖సూర్యుడు, అగ్ని , కం(ఆకాశం), గాలి, ఇంద్రియాలు, చంద్రుడు, సంధ్యలు, పగలు, రాత్రులు, భూమి, కాలం, దిక్కులు, ఇవి సర్వసాక్షులుగా మనం చేసే పనులు చూస్తారు.

❖ధ్యానం కలగాలంటే ధ్యాస పెంచుకో. అహంకారం వున్నంతకాలం అనుగ్రహం లభించదు.

❖నియమము వున్నచోట నాగరికత వుంది.

❖బుద్ధికి తోచింది ధర్మం కాదు, శాస్త్రం చెప్పింది ధర్మం.

❖తెలిసినంతవరకు సత్కర్మలు ఆచరిస్తూ, పరమేశ్వర నామస్మరణం, అర్చన, కీర్తన, సత్కర్మలు విడిచిపెట్టకుండా ఉంటే, ఇహంలోనే పరాన్ని, పరమార్థాన్ని కూడా సాధించగలం అన్నది భాగవత తీర్మానం.

❖సత్యం తెలుసుకోడానికి శాస్త్ర సంస్కారాలు అవసరం. అపనమ్మకం ఉన్నవారితో, నాస్తికునితో  వాదన అనవసరం.

❖సదాచారము చాల అవసరం.

❖విష్ణు తత్త్వాన్ని  తెలుసుకోవాలంటే, భగవంతుని మూడు విధాలుగా ఆరాధించాలి.

1 . స్వరూప లక్షణం: విశ్వానికి అతీతుడై, నిర్వికారుడు ,సచ్చిద్రపుడు అయిన పరమాత్మ.

2 . తటస్థ లక్షణం : లీలగా జగత్తుని పట్టుకొన్న విష్ణువు.

3 . లీలాస్వరూపం: దేశ, కాలాల అవసరాలు అనుకరిస్తూ వచ్చిన అవతార చరిత్రలు.

మన బ్రతుకులు తరించడానికి కావలసినవి పుంఖాను, పుంఖానులుగా భాగవతం అందించింది.

ముఖ్య భక్తి అంటే భగవంతుడు ఉన్నాడు అన్న అఖండ నమ్మకం, అనుభూతి కలిగినవాడు, ఆలోచన అంతా పరమాత్మ గురించే చేసేవాని భక్తి.

పరమ భాగవతులను“ఏకాంతులు” అంటారు. శ్రద్ధాభక్తులతో వున్న భక్తుడు యోగులుకంటే యోగి అన్నది శ్రీకృష్ణుని తీర్మానం.

భక్తి ఒకానొక భావోద్వేగం కాదు. సంస్కారములతో కూడిన మార్గం, శాస్త్రం. భక్తిమార్గములోని భాగవతోత్తములు: ధ్రువుడు, ప్రహ్లాదుడు, జడభరతుడు ప్రశంసనీయులు.

సామాన్యుల శరీరాలు మాంసమయాలు, మహోపాసకుల శరీరాలు మంత్రమయాలు.

అంగీరసుడు (దధీచి) అధర్వణ వేద మంత్ర ద్రష్ట.విద్య, వ్రత, తపస్సారము తో శరీరం తత్ సారం పొందింది.

◆ " పరోపకారార్థం ఇదం శరీరం" దధీచి మహర్షి ద్వారా చెప్పినది భారత దేశం. ఇలాంటి యోగులకు నిలయం మన భారతావని.

◆మధుసూదన సరస్వతి చెప్పేరు శుద్ధభక్తి గురించి:
జ్ఞానమిశ్ర, కర్మమిశ్ర కాకుండ, అన్నీ సౌభాగ్యాలకు నిలయమైన భగవంతుడినే కోరుకుంటూ, నువ్వు (భగవంతుడు) నాకు ఉండాలి, నువ్వు మాత్రం ఉండాలి, మోక్షం కావాలి అన్న దానికంటే గొప్పది.

◆కురుక్షేత్రంలో  కురు పాండవ సంగ్రామములో  కృష్ణస్వామి అర్జునునికి భగవద్గీత చెప్పడం అంటే వేదాంత జ్ఞానం నిత్య జీవితంలో అవసరం అని నిర్ధారించడమే.

◆యుద్ధంలో కూడా వేదాంతం చెప్పగలిగే దిటువైన భారతీయ సంస్కృతికి నమస్కారము.

◆సంకర్షణ విద్య : సమ్యక్ కర్షణ - తరింపచేసే విద్య. విష్ణు స్తుతి రూపంలో ఉన్న విష్ణువిద్య.

◆పలు భావాలతో వచ్చినవారు, బహుకాలం, గొప్పగా, గట్టిగ, ధ్యానం చేసేరు పరమాత్మని. అన్ని మార్గాలలో వచ్చినవారికి, మార్గాలు తీసి గమ్యం ఇచ్చినవాడు శ్రీకృష్ణుడు. స్మరించినవారికి ముక్తి ఇచ్చేడు.

◆పరమాత్మలో చేరిన జీవుడు ఈశ్వరుడై మిగిలిపోతాడు. ఇది "నీదైన నేను అర్పించుకోవడం".

◆అర్పిస్తే భక్తి , గ్రహిస్తే జ్ఞానం.

## ◈ భక్తిశాస్త్రం భాగవతం◈

◈గౌణ భక్తి కంటే జ్ఞానం గొప్పది, పరోక్ష జ్ఞానం కంటే భక్తి గొప్పది.

పరాభక్తి , అపరోక్షజ్ఞానం రెండు ఒక్కటే.

◈అవతారం నరసింహుడిది, చరిత్ర ధ్రువుడిది.

◈భక్తి లక్షణాలు, భక్తుడి లక్షణాలుగా చూపిస్తున్నారు, ఈ గుణాలు అధ్యయనం  చెయ్యమని, ఇది వ్యాసుని హృదయం.

◈బ్రహ్మణ్యుడు వివరణ: బ్రహ్మం అంటే వేదం, ధర్మం, జ్ఞానం, తపస్సు , పరమాత్మ. బ్రహ్మంయెడల ప్రీతి కలవాడు, బ్రహ్మమును కాపాడుకొనువాడు. వేదవేత్తలు యెడ భక్తి కలవాడు.

◈ఇతరులతో ప్రవర్తన రెండు విధాలుగా ఉంటుంది. 1 . సమబుద్ధి ( చైతన్యం అందరిలో ఒక్కటే), 2 . హితబుద్ధి ( ఉపాధి లక్షణం). ఏ ఉపాధిని ఎలా గౌరవిస్తే తత్ అంతర్గతమైన ఈశ్వర చైతన్యాన్ని తృప్తి చెందేలా ప్రవర్తించాలి.

◈భగవన్నామస్మరణతో ఎవరి కండ్లు చెమర్చుతాయో, ఎవరి గొంతు బొంగురుపోతుందో, ఎవరి ఒళ్ళు పుళ్ళుకించిపోతుందో , ఆ శరీరం భోగభూమి.

◈విష్ణువు నందు మనస్సు నిలిపి ఉంచితే, ఈ "సమస్త విశ్వం ఆతని దివ్య కళామయమే".

◈అసగ్రహం ( అసత్యం పట్టుకొనుట) విడిచిపెడితే పరమాత్మ అనుగ్రహం వస్తుంది.

◈జీవుడికి , దేముడికి సహజాకర్షణ వుంది. సహజబంధం వుంది. మాలిన్యంలో

కూరుకుపోయిన జీవుడు పరమాత్మని పట్టుకోలేడు.

మాలిన్యాన్ని కడుక్కొనే ప్రక్రియ మొదలు పెట్టాలి.

ప్రేమజనిత వైరాగ్యం , వివేకజనిత వైరాగ్యం కంటే గొప్పది.

భగవతానుభూతి ఉదయించినవానికి , భగవంతుని మీద ప్రేమతో విషయలాలస ఉండదు. ప్రాపంచక విషయసుఖాలు పట్టించుకోడు. ఇది సహజభక్తి లక్షణం.

బ్రహ్మజ్ఞాని జ్ఞానసాధన కోసం విషయాలు నిస్సారం అని పట్టించుకోడు.

ప్రహ్లాద గీత అంటే భాగవత ధర్మబోధిని, నవలక్షణ భక్తి.

శ్రవణం,కీర్తనం,స్మరణం,పాదసేవనం,అర్చనం,
వందనం,దాస్యం,సఖ్యం,ఆత్మనివేదనం
తొమ్మిది లక్షణాలతో భక్తిశాస్త్రం అలరారుతుంది.

శ్రవణం, కీర్తనం,స్మరణం కలిసి మహాసాధనం అంటారు. త్రికరణాలుతో చేసే సాధన.

నమస్కారం గట్టిగా చేస్తే “నమకం” అయిపోతుంది.

నమః అన్నది “అహం బ్రహ్మోస్మి” కి తీసుకునివెళుతుంది. తనువు యొక్క అర్పణ నమస్కారంతో సమర్పించుకోవాలి. ఆత్మయజ్ఞం నమస్కారం.

అనుకులాచరణం దాస్యం. అహంకారం అణచి ప్రవర్తించడం దాస్యం. ప్రతిపని భగవత ప్రీతికోసం ఆచరించడం అంటే ధర్మం ఆచరించడం.

సఖ్యభక్తి అంటే పరమాత్మ స్నేహితుడు అయిపోతాడు. భగవంతుణ్ణి నమ్మిన

తరువాత తనకు జరుగుతున్నది అంతా మంచికే అనే పూర్ణ భావన వస్తుంది.

◈విషయసుఖాలన్నీ చర్వితచరణీయములు.

◈అచ్ఛ తెలివి : స్వచ్ఛమైన జ్ఞానం

అచ్ఛపు చీకటి : పూర్తి చీకటి(అవిద్య, అజ్ఞానం)

◈పాండిత్యం కంటే భక్తి గొప్పది, భక్తి అనే పరమార్థం వైపు వెళ్లే పాండిత్యం సరస్వతి స్వరూపం.

◈ ఇది భక్త ప్రహ్లాదుని చరిత్ర - భక్తి చరిత్ర◈

◈ఎవరి మనస్సు సర్వవ్యాపకమైన బ్రహ్మంతో తధాప్యం చెందిందో, వారిని ఎవరు ఏమి చెయ్యలేరు.

◈మనకి ఊపిరి ఎలాగో, భక్తుడికి స్మరణ అలాగ.

◈ప్రహ్లాదుని భక్తి అనుభూతి భక్తి, సహజభక్తి.

“అఖిలాత్మని భగవతి” అంటే సర్వాత్మకుడైనవాడు పరబ్రహ్మ అని అనుభవించినవాడు ప్రహ్లాదుడు.

◈విష్ణువు లక్షణాలు: సర్వభూతములకు ప్రియమైన వాడు, ఆత్మఆయి వున్నవాడు, ఈశ్వరుడు, హితకారి.

◈జీవితంలో సత్సాంగత్యం ఒక్కటే సత్కాలం, మిగిలినవన్నీ దుష్కాలాలే.

◈నేను అన్న చైతన్యమే పరమాత్మ, ప్రత్యగాత్మ స్వరూపమే భగవంతుడు.

◈పరమాత్మ ఆత్మవస్తువు, సిద్ధవస్తువు, నీకు ఆత్మ అయిన నారాయణుడిని అనాయాసంగా ఆశ్రయిస్తే నీకు ఎప్పుడూ అనుకూలంగా ఉంటాడు.

◆అనన్య భక్తి అంటే భగవంతుడు తప్ప అన్యం లేదు. పొందాలి అన్న పట్టు ఉండాలి. అది ఏకాంత భక్తిలోనికి తీసుకొనివెళ్ళుతుంది క్రమంగా.

◆నరనారాయణులు లో నారాయణుడు నారదునికి బోధించింది

" ధర్మం భాగవతం శుద్ధం".

◆"నేను" అన్న ఆత్మవస్తువు నారాయణుడు అయినప్పుడు భయం ఉండదు.

◆ఆయుష్షు వుంది అంటే తరించడానికి అవకాశం వుంది అని.

◆12 లక్షణాలు వున్నది "ఆత్మ": నిత్యుడు, అవ్యయుడు, శుద్ధుడు, ఏకః, ఆశ్రయుడు, అవికారుడు, స్వయంప్రకాశుడు, హేతువు, వ్యాపకుడు, నిస్సంగుడు, అద్వితీయుడు, పరిపూర్ణుడు.

◆భాగవతం అంటే వంద, వెయ్యి ఉపనిషత్తుల పెట్టు.

◆భగవంతుని గుర్తుగా నువ్వు పూజించే రూపం " లింగం".

◆భగవంతుని లీలాభావన చేత అంతఃకరణం, ఆకారం కూడా తదనురూపంగా మారిపోతుంది భాగవతోత్తములకు.

దీనిని వేదాంతశాస్త్రం "బ్రహ్మాకారవృత్తి" అని,

భాగవతం " భగవదవతారవృత్తి" అని అంటారు.

◆నిరంతర భగవద్ చింతన, నీ లోపల కర్మభీజాలు, అజ్ఞాన బీజవాసనలు దగ్ధం అయిపోతాయి. పరమాత్మ ప్రాప్తి పొందుతారు. ఇది మహాభక్తి , మహద్ భక్తి.

◆ప్రీతిగా హృదయంలో వున్న హృదయేశ్వరుడిని పట్టుకో.

◆ప్రత్యక్ష స్వరూపము చాల దివ్యమైన పదము. దీనికి ప్రచామ్నాయం లేదు.

ప్రతి, అక్షము : కంటికి ఎదురుగా కనిపించడం.

◆మహాఋషులు చెప్పిన శ్రీ నారసింహుని రూప వర్ణన:

పాదమునుండి కటివరకు “బ్రహ్మ”, కటినుండి కంఠంవరకు “విష్ణువు”, కంఠంనుండి శిరస్సువరకు “ రుద్రుడు”.

◆ప్రహ్లాదుని రంజింపచేసే కరుణరసంతో , హిరణ్యకశిపుని శిక్షించే వీరరసంతో వచ్చేడు శ్రీ నారసింహదేముడు.

◆ప్రహ్లాదుని అనుగ్రహించిన నరసింహావతారం “మాతృవాత్సల్య అవతారం”.

◆నృసింహ ఉపాసన: సంధ్యోపాసన, సద్యోజాత అవతారం, యోగవతారం, గాయత్రీ తత్త్వం, సంపూర్ణనారాయణ ఉపాసన, సంపూర్ణపరబ్రహ్మోపాసన, మోక్షహేతువు.

◆చెయ్యిఎత్తడం నీపని, చేయూత ఇవ్వడం పరమాత్మ అనుగ్రహం.

అప్పుడే ముక్తి.

◆సత్యం జ్ఞానం సుఖస్వరూపం అమలం - పరబ్రహ్మ

◆శ్రీలక్ష్మినారసింహ మమదేహి కరావలంబమ్◆